RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
మంగళవారం, సెప్టెంబర్ 28, 2026

# కోయ బిడ్డలను ఆదుకోండి

**ఆదివాసీ గ్రామానికి మౌలిక వసతులు కల్పించాలి**



**తల్లాడ, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
ఆదివాసీ కోయ కుటుంబాలకు మౌలిక వసతులు కల్పించి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇస్నపల్లి ఎన్‌జీవో డాక్టర్ శ్రీనివాస్ ప్రజావాణిలో అధికారులకు మెమోరాండం సమర్పించారు. కొత్త మేడేపల్లి గ్రామంలో సుమారు 60 కోయ (ఎస్టీ) కుటుంబాలు నివసిస్తున్నాయని, ఆధార్ నమోదు కోసం అవసరమైన ధ్రువీకరణ పత్రాలను స్థానిక రెవెన్యూ అధికారులు జారీ చేయకపోవడంతో విద్యార్థుల చదువులు కూడా ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. గతంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాల మేరకు గ్రామానికి పలు సౌకర్యాలు కల్పించినప్పటికీ, ప్రస్తుతం వాటి అమలులో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. గ్రామానికి సౌర విద్యుత్, రహదారులు, మిషన్ భగీరథ తాగునీరు, కుల, ఆదాయ, నివాస, జనన--మరణ ధ్రువీకరణ పత్రాలు, అంగన్‌వాడీ భవనం, విద్యా, వైద్య సదుపాయాలు కల్పించాలని డాక్టర్ శ్రీనివాస్ అధికారులను కోరారు. ఆదివాసీ కోయ కుటుంబాల సమస్యలను సత్వరమే పరిష్కరించి, వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మత్తు పదార్థాలను వీడుదాం.. ఆరోగ్యకరమైన జీవితాలతో ఎదుగుదాం

**జిల్లా విద్యాశాఖ అధికారిణి డి. వాసంతి**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి డి. వాసంతి విద్యార్థులకు సూచించారు. చుంచుపల్లి మండలం బాబు క్యాంప్ పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బి. నీరజ అధ్యక్షతన సోమవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో డి. వాసంతి మాట్లాడుతూ యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడమే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రధాన ఉద్దేశమన్నారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు మత్తుకు బానిసైన వారిని గుర్తించి చికిత్స, పునరావాసం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల పరిసరాల్లో లేదా తమ నివాస ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు లేదా ఉపాధ్యాయుల ద్వారా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారాన్ని అధికారులు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. అపరిచితులు ఇచ్చే ఆహార పదార్థాలను కూడా తీసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, సౌందర్య, షేక్ దస్తగిరి, స్టెల్లా జ్ఞానవతి, సరోజినీ దేవేందర్, బేగ్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

**- ఆయన దేశభక్తి, త్యాగనిరతి ప్రతిఒక్కరికీ ఆదర్శం**

**- దోపిడీ లేని నవ సమాజం కోసం యువత ఉద్యమించాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
అమరవీరుడు భగత్‌సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో భగత్‌సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ దేశభక్తి, త్యాగనిరతి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. దోపిడీ లేని సమాజ నిర్మాణమే ఆయన ఆశయమని పేర్కొన్నారు. నిరుద్యోగం, అసమానతలు పెరుగుతున్న నేపథ్యంలో యువత భగత్‌సింగ్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సామాజిక మార్పు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణకు పోరాడాలని, మతోన్మాదం, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలవడమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొరిమి రాజ్‌కుమార్, సలిగంటి శ్రీనివాస్, మేయర్ మూడు గణేష్, కంచర్ల జములయ్య, జి. వీరస్వామి, ఎస్.కె. ఫహీం, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి, నేరెళ్ల రమేష్, మండల రాజు, లక్ష్మీనారాయణ, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ నిరసన

**- ఈసీ ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్**






**తల్లాడ, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఏఐసీసీ పిలుపు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఈ నిరసన చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణగౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యం వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసనలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మూడు ముంతల గం గరాజు, పమ్మి అశోక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, మండల నాయకులు మారెళ్ల మల్లికార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, తాళ్ల జోసెఫ్ పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో కోతుల బీభత్సం

**- విద్యార్థులు, ప్రజల భద్రతకు ముప్పు..**

**- పంటలకు తీవ్ర నష్టం**

**- ప్రజావాణిలో గ్రామస్తుల ఫిర్యాదు**




**తల్లాడ, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
అన్నారుగూడెం గ్రామంలో 25 ఏళ్లుగా కొనసాగుతున్న కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం తల్లాడ మండల ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. గ్రామ పెద్ద బొమ్మగాని రామనాథం, బీజేపీ నాయకులు ఆపతి వెంకట రామారావు, పొన్నం కృష్ణారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు అధికారులను కలిసి సమస్య తీవ్రతను వివరించారు. కోతుల సంఖ్య విపరీతంగా పెరిగి గుంపులుగా సంచరిస్తుండటంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా హైస్కూల్ ఆవరణలో కోతుల సంచారం విద్యార్థులకు ప్రమాదకరంగా మారిందని, ఇళ్లలోకి చొరబడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. కోతుల దాడులు, వెంటపడటం వల్ల పలువురు గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వ్యవసాయ పొలాల్లోకి చొరబడుతున్న కోతులు వరి, పత్తి తదితర పంటలను ధ్వంసం చేస్తూ రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు. 25 ఏళ్లుగా సమస్య కొనసాగుతున్నా శాశ్వత పరిష్కారం లేకపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి కోతుల బెడదను నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టి ప్రజల భద్రతతో పాటు రైతుల పంటలను కాపాడాలని కోరారు. గ్రామస్తుల ఫిర్యాదుపై ఎండీఓ స్పందిస్తూ అన్నారుగూడెంలో కోతుల సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించామని, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొమ్మగాని రామనాథం, బీజేపీ నాయకులు ఆపతి వెంకట రామారావు, పొన్నం కృష్ణారావు, నాగేశ్వరరావు, బోనాసి శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాగవేణి చాగర్లమూడికి 'ఇండియన్ ఐకాన్' జాతీయ పురస్కారం

**- సాహిత్య సేవలకు దక్కిన గుర్తింపు**






**బూర్గంపాడు, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సాహిత్య రంగంలో విశేష సేవలు అందిస్తున్న తెలంగాణ సాహితి భద్రాచలం శాఖ, సారపాకకు చెందిన కవయిత్రి, రచయిత్రి నాగవేణి చాగర్లమూడి ప్రతిష్టాత్మక 'ఇండియన్ ఐకాన్ జాతీయ పురస్కారం'కు ఎంపికయ్యారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ, శ్రీ విరాట్ విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ పురస్కారానికి ఆమెను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.
కవయిత్రిగా, రచయిత్రిగా సాహిత్య రంగానికి అందిస్తున్న సేవలను గుర్తించి ఈ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగవేణి చాగర్లమూడి అవార్డు ఎంపికకు సహకరించిన సంస్థల నిర్వాహకులు, సెలక్షన్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా సాహిత్య సేవల్లో తనను ప్రోత్సహిస్తున్న పోలోజు రాజ్‌కుమార్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ వనపర్తి పద్మావతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
సాహిత్యం, సంస్కృతిని పరిరక్షించడంతో పాటు కవులు, కళాకారులను ప్రోత్సహిస్తున్న సంస్థల కృషి అభినందనీయమని నాగవేణి పేర్కొన్నారు. తనకు లభించిన ఈ పురస్కారాన్ని సాహితీ మిత్రుడు, కవి, న్యాయవాది శశికాంత్, తన తల్లిదండ్రులు, అక్షరజ్ఞానం నేర్పిన గురువులు, పాటల ద్వారా చిన్ననాటి నుంచే సాహిత్యంపై ఆసక్తి పెంచిన సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి, భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు.
ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో సాహిత్య రంగంలో మరింత సేవ చేయడానికి కృషి చేస్తానని నాగవేణి చాగర్లమూడి పేర్కొన్నారు.

# దళితుల భూములు దళితులకే అప్పగించాలి



**- అన్యాక్రాంతమైన అసైన్డ్, ఇనాం భూములను తిరిగి అప్పగించాలి**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా దళితులకు కేటాయించిన అసైన్డ్, ఇనాం భూములను గుర్తించి, అన్యాక్రాంతమైన భూములను తిరిగి అర్హులైన దళితులకు అప్పగించాలని తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూసపాటి శ్రీనివాస్ మాదిగ, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో అసైన్డ్, ఇనాం భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, అన్యాక్రాంతమైన భూములను గుర్తించి నిరుపేద దళితులకు తిరిగి అందించాలని కోరారు. చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలోని వేపలగడ్డ, సర్వారం, చుంచుపల్లి, చుంచుపల్లి తండా ప్రాంతాల్లో రికార్డుల్లో ఉన్న దళితుల భూములను తక్షణమే సర్వే చేసి, అన్యాక్రాంతుల నుంచి స్వాధీనం చేసుకుని అర్హులకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏలేటి వెంకటేశ్వరరావు, దంసలపూడి భాస్కర్, దంసలపూడి బిక్షం, తగర శ్రీ సావిత్రి, దరువుల లీల, దారెల్లి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ మిత్ర కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

**- ఆరు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉంచడం దారుణం.. సమ్మెకు సిద్ధం: సీఐటీయూ**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
ఆరు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న స్వచ్ఛ మిత్ర కార్మికులకు వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్వచ్ఛ మిత్ర కార్మికుల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ పాఠశాలల్లో స్వచ్ఛ మిత్ర కార్మికుల సేవలు ఎంతో కీలకమని అన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులకు సేవలందిస్తున్న కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. పండుగ సమయంలోనూ వేతనాలు అందక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆరు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే స్వచ్ఛ మిత్ర కార్మికులతో కలిసి సమ్మె చేపడతామని భూక్య రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్య మిత్ర కార్మిక సంఘం నాయకులు నిహారిక, రూతు, సాధన, వెంకట నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి : ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ రజాక్

**- కలెక్టరేట్ ఎదుట ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ధర్నా**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, డీఎల్‌ఆర్ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.డి. రజాక్ మాట్లాడుతూ ఓటు హక్కు పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బుటిక రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, మల్లారం కొమురయ్య, పోషం శ్రీనివాస్, భీముడు, చిలక రాజయ్య, గోపు కుమార్‌స్వామి, ఎం.డి. సత్తార్ పాషా, జల్లి కిరణ్, కలవల శ్రీనివాస్, కే. నాగేశ్వరరావు, భాను కమల్, కొప్పుల కుమార్, ఖాజా పాషా, రంగినేని వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, వల్లాల సాంబ శివరావు, రాజశేఖర్, మంతెన నరసింహారావు, సిల్వరు రామస్వామి, సంజయ్, వినోద్ బూన్, రవికుమార్, కనకరాజు, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ దీవెనలే మానవాళికి శ్రీరామరక్ష

**- పాత పాల్వంచ మైసమ్మ ఆలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలకు కర్ర పూజ**

**- పూజల్లో పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ విమలాదేవి**

**పాల్వంచ, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
అమ్మవారి దీవెనలే సకల మానవాళికి శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో అక్టోబర్ 11 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలకు సోమవారం కర్ర పూజ నిర్వహించారు. దేవాలయ పూజారి పురాణం పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో కొత్వాల శ్రీనివాసరావుతో పాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అమ్మవారిని నియమనిష్టలతో భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. నవరాత్రి ఉత్సవాలను భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కొసూరి కిరణ్‌కుమార్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్, బర్ల పాపారావు, పాశం నాసరయ్య, తన్నీరు మణికంఠ, కిలారి సుజాత, గోసు కృష్ణవేణి, గడదాసు శిరీష, ఆవుల వీరమ్మ, తోట సరస్వతి, మాచవరపు లక్ష్మి, భోగిని నాగమణి, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.



RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి తెలుగు దినపత్రిక The Voice of Telangana
మంగళవారం , సెప్టెంబర్ 28 , 2026

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ పి. పద్మ ఆధ్వర్యంలో డాక్టర్ ఎడవల్లి కృష్ణకు ఘన సన్మానం



**పాల్వంచ, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల డాక్టరేట్ పొందిన డాక్టర్ ఎడవల్లి కృష్ణను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ పి. పద్మ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ జె. మాధవి, ప్రొఫెసర్ డాక్టర్ డి. రమేష్, ప్రొఫెసర్ డాక్టర్ ఏ. అరుణకుమారి, ప్రొఫెసర్ డాక్టర్ వి. కామేశ్వరరావు, ప్రొఫెసర్ డాక్టర్ డి. శ్రీనివాసరావు, ప్రొఫెసర్ డాక్టర్ లియాజ్ పర్వీన్, శ్రీదేవి, లీల, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు క్రాస్‌రోడ్‌లో పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలి

**గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బంజారా సంఘాల జేఏసీ**



**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఇల్లందు క్రాస్‌రోడ్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ బానోత్ వీరునాయక్ మాట్లాడుతూ ఇల్లందు క్రాస్‌రోడ్ జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న ప్రధాన కూడలి కావడంతో ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, టేకులపల్లి, ఇల్లందు, మహబూబాబాద్, వరంగల్, కొత్తగూడెం, ఖమ్మం తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది కీలక కూడలిగా ఉందన్నారు. ఇక్కడ ఆర్టీసీ బస్టాప్‌తో పాటు ఆటోస్టాండ్, ఆలయాలు, వ్యవసాయ చెక్‌పోస్ట్, పండ్ల దుకాణాలు, హోటళ్లు ఉన్నప్పటికీ పబ్లిక్ టాయిలెట్లు లేక ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇల్లందు--పాల్వంచ మార్గంలో ప్రయాణించే వారు క్రాస్‌రోడ్ వద్ద బస్సులు, ఆటోలు మారాల్సి వస్తుండటంతో కొంత సమయం వేచి ఉండాల్సి వస్తోందన్నారు. ప్రయాణికులు, మహిళల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ నిధులతో ఇల్లందు క్రాస్‌రోడ్‌లో పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేసి, వాటి నిర్వహణకు చర్యలు తీసుకోవాలని బంజారా సంఘాల జేఏసీ, ఆటో యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు గుగులోత్ కేశవ నాయక్. బానోత్ రమేష్ నాయక్. గుగులోత్ భద్రు నాయక్. ఇస్లావత్ అనిల్ నాయక్. ధరావత్ మురళి నాయక్. ఆటో యూనియన్ ప్రెసిడెంట్ నాని. భాస్కర్. కార్తీక్. అనిల్. ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలలో నషా ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమం



**హుస్నాబాద్ సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో నషా ముక్తు భారత అభియాన్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిశెట్టి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్ల కార్డ్స్ తో విద్యార్థులతో నినాదాలు చేస్తూర్యాలీనిర్వహించారు. అనంతరం విద్యార్థులచే నషాముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తు పదార్థాల మహమ్మారిని తరిమికొట్టి ఆరోగ్యకరమైన వ్యసన రహిత సమాజాన్ని నిర్మించడం కోసంనశాముక్త భారత అభియాన్ కార్యక్రమం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. మాదక ద్రవ్యాల భారిన పడిన వారిని నేరస్తులకు చూడకుండా సరైన వైద్యం కౌన్సిలింగ్, పునరావాస కేంద్రాల ద్వారా వారిని సాధారణ జీవితంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇందుకు గాను ప్రతి విద్యార్థి బాధ్యత యుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుయుగంధర్ రెడ్డి, మోహన్, సాంబశివరెడ్డి, గడిపే రవి, సత్యనారాయణ రెడ్డి, నవీన్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకు కాకుండా బయటి వారికి రేషన్ డీలర్‌షిప్

**- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బానోత్ చంద్రమౌళి**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
స్థానికులకు అవకాశం ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు రేషన్ డీలర్‌షిప్‌లు కేటాయించారని ఆరోపిస్తూ రామవరం 17వ డివిజన్‌కు చెందిన బానోత్ చంద్రమౌళి సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రామవరం నాగయ్యగడ్డ ప్రాంతంలోని రేషన్ షాపు నంబర్ 3031017ను స్థానికులకు కాకుండా చిట్టిరామవరం ప్రాంతానికి చెందిన బోడ కృష్ణవేణి నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే 18వ డివిజన్‌లోని రేషన్ షాపు నంబర్ 3031018ను వేపలగడ్డకు చెందిన బానోత్ జ్యోతి నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. 17వ డివిజన్‌లోని మరో రేషన్ షాపు నంబర్ 3031029ను చుంచుపల్లి ప్రాంతానికి చెందిన పుల్సింగ్ నిర్వహిస్తున్నారని, ఆయనకు బాబుక్యాంప్‌లో కూడా మరో రేషన్ షాపు ఉందని ఫిర్యాదులో ఆరోపించారు. రేషన్ డీలర్‌షిప్‌ల కేటాయింపుపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం స్థానికులకు అవకాశం కల్పించాలని బానోత్ చంద్రమౌళి కలెక్టర్‌ను కోరారు.

# ఏజెన్సీ ప్రాంతంలో భూకబ్జాలు, రియల్ ఎస్టేట్‌పై చర్యలు తీసుకోవాలి

**- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బండి వెంకటేశ్వర్లు.. విచారణకు డీపీవోకు రిఫర్**



**ఇల్లందు, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
ఏజెన్సీ ప్రాంతంలో 15 అడుగుల రహదారిని ఆక్రమించడంతో పాటు భూ వ్యవహారాల్లో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బండి వెంకటేశ్వర్లు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇల్లందు మండలం మొండితోగు గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్‌నగర్, చెరువుకట్ట ప్రాంతంలోని ఓ వీధిలో ఉన్న 15 అడుగుల రహదారిని కొందరు వ్యక్తులు కొంతకాలంగా క్రమంగా ఆక్రమించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇల్లందు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 588/12/1లోని భూమికి సంబంధించి గతంలో 15 అడుగుల దారిని కేటాయించినప్పటికీ ప్రస్తుతం దానిని ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.
ఈ విషయాన్ని ప్రశ్నించినందుకు తనను దూషించడంతో పాటు దాడులకు పాల్పడుతున్నారని, రాజకీయ పలుకుబడి, అధికారుల అండతో రెవెన్యూ రికార్డులు, నివేదికలను ప్రభావితం చేస్తున్నారని బండి వెంకటేశ్వర్లు ఆరోపించారు. తనను, తన కుటుంబాన్ని చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.
అలాగే ఏజెన్సీ ప్రాంతంలో 1/70 నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, రాజకీయ పలుకుబడితో భూములపై వెంచర్లు ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి, రహదారి ఆక్రమణలను తొలగించడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న భూ లావాదేవీలు, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదును పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అంశాలపై సమగ్ర నివేదిక అందించాలని డీపీవో అనూషకు రిఫర్ చేసినట్లు బండి వెంకటేశ్వర్లు తెలిపారు.

# అక్రిడిటేషన్ కోసం నాలుగు నెలల నిరీక్షణ




**- కలెక్టరేట్ ఎదుట వర్కింగ్ జర్నలిస్టుల ఆందోళన**

**- సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం**



**సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
అక్రిడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసి నాలుగు నెలలు గడుస్తున్నా కార్డులు మంజూరు కాకపోవడంతో వర్కింగ్ జర్నలిస్టులు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ప్రక్రియ ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలుగా జర్నలిజం వృత్తిలో ఉన్న వారు సైతం కార్డుల కోసం ఎదురుచూడాల్సి వస్తోందని తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులతో జర్నలిస్టులకు అందే పలు సదుపాయాలు, సంక్షేమ ప్రయోజనాలకు సంబంధించిన ప్రక్రియలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అర్హత ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి కార్డులు మంజూరు చేయాలని కోరారు. తెలంగాణలో అక్రిడిటేషన్, జర్నలిస్టుల ఆరోగ్య కార్డులు, ఇతర సదుపాయాలు సమాచార పౌర సంబంధాల వ్యవస్థతో అనుసంధానమై ఉన్నాయి. ధర్నా అనంతరం జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ అంకిత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను పిలిపించి అక్రిడిటేషన్ ప్రక్రియపై వివరాలు తెలుసుకుని, పెండింగ్ దరఖాస్తుల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించినట్లు జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మొగిలిపాక మురళీకృష్ణ, చింతల చిరంజీవి, కొండ జంపన్నతో పాటు టీయూడబ్ల్యూఐజేయూ నాయకులు, 10టీవీ నాగచంద్ర, కోలా కుమార్, పలువురు సీనియర్ పాత్రికేయులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# తెల్లాపూర్‌లో అక్రమ నీటి వ్యాపారంపై చర్యలు తీసుకోవాలి

**- కలెక్టర్‌కు స్థానికుల వినతి**



**తెల్లాపూర్: సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెల్లాపూర్, ఉస్మాన్‌నగర్ పరిసర ప్రాంతాల్లో బోరుబావుల ద్వారా భూగర్భ జలాలను భారీగా తోడుతూ అక్రమంగా నీటి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానికులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. రామచంద్రాపురం మండలం 263వ తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రజలు తమ వినతిపత్రంలో పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనుమతులు లేకుండా బోరుబావుల నుంచి పెద్దఎత్తున నీటిని తోడటం వల్ల ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, స్థానిక ప్రజలకు తాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. అక్రమ నీటి వ్యాపారాన్ని అరికట్టాలని గతంలో రామచంద్రాపురం రెవెన్యూ అధికారులు, +నవీజ, ఇరిగేషన్, =ూూ, జలమండలి తదితర శాఖల అధికారులను పలుమార్లు కోరినప్పటికీ పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా అక్రమంగా నీటిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భూగర్భ జలాల దోపిడీని అరికట్టి భవిష్యత్‌లో తాగునీటి సమస్య మరింత తీవ్రం కాకుండా చూడాలని స్థానికులు కోరారు. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపి, అక్రమ నీటి వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.

# భగత్‌సింగ్ కలల భారతం కోసం యువత కృషి చేయాలి

**- ఓటుహక్కు పరిరక్షణే నేటి యువత బాధ్యత.. ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర విచారణ జరపాలి**




**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
భగత్‌సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నేటి యువత, విద్యార్థులు కృషి చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె. ఫహీమ్ దాదా పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం భగత్‌సింగ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫహీమ్ దాదా మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశించిన స్వాతంత్ర్యం కేవలం బ్రిటిష్ పాలన నుంచి అధికార బదిలీ కాదని, దోపిడీ, అసమానతలకు ముగింపు పలికి సమానత్వం, స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలతో కూడిన సమాజ నిర్మాణమని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో నమోదవుతున్న తప్పిదాలు, నోటీసుల జారీ, ఓటర్లకు ఎదురవుతున్న ఇబ్బందులపై సమగ్ర విచారణ జరిపి వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ఒక్క అర్హుడి ఓటు కూడా అన్యాయంగా తొలగిపోకుండా ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని, విచారణలో ఏవైనా బాధ్యతారాహిత్యమైన లేదా చట్టవిరుద్ధ చర్యలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్‌పై చట్టపరమైన విచారణ జరిపి, తప్పిదాలు రుజువైతే చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అరెస్టు చేయాలని ఏఐవైఎఫ్ తరపున కోరుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం చర్యలపై తమ అభ్యంతరాలను కొనసాగిస్తూప్రజాస్వామ్యపద్ధతుల్లోఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖయ్యూమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, ఉపాధ్యక్షులు భూపేష్, జావీద్, కొయ్యడ రవి, బాబా, రామకృష్ణ, శివ, చిన్ను, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 100 ఫిర్యాదులు



**నిజామాబాద్, సెప్టెంబర్ 28 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 100 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కీసరలో ఘనంగా గణనాథుడి నిమజ్జనోత్సవం

**- 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో హోరెత్తిన కీసర పురవీధులు**

**- ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఎస్సీ కాలనీ వేడుకలు**

**- పోటీపడి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న భక్తులు**





**కీసర సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి)**
కీసర డివిజన్-1 పరిధిలోని ఎస్సీ కాలనీలో భక్తిశ్రద్ధలు, ఉత్సాహభరిత వాతావరణం నడుమ గణనాథుడి నిమజ్జనోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. 'మహారాజ్ యువసేన యూత్' ఆధ్వర్యంలో కొలువుదీరిన లంబోదరునికి గత 15 రోజులుగా ధూపదీప నైవేద్యాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సోమవారంస్వామివారిశోభాయాత్ర, నిమజ్జన కార్యక్ర మాన్ని భక్తులు అత్యంత భక్తిపారవశ్యంతో, కోలాహలంగా నిర్వహించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు:**
ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కాలనీలో పండుగ కాంతులను నింపాయి. చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాలు, నృత్యాలతో హోరెత్తించారు.

**పోటీపడి లడ్డూను దక్కించుకున్న భక్తులు:**
శోభాయాత్రకు ముందు ఎంతో ఉత్కంఠభరితంగా నిర్వహించిన స్వామివారి లడ్డూ ప్రసాదం వేలం పాట భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేలం పాటలో శీలం జంగయ్య, శీలం శ్రీకాంత్, చినింగని వెంకటేష్ పోటీపడి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు.

**ఐక్యత చాటిన కాలనీవాసులు:**
కుల, మత, రాజకీయ భేదాలను పక్కనపెట్టి కాలనీవాసులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈ వేడుకల్లో భాగస్వాములై ఐక్యతను చాటారు. "గణపతి బప్పా మోరియా.. మంగళ మూర్తి మోరియా" నినాదాల నడుమ, నిర్వాహకులు మరియు యూత్ సభ్యుల చక్కటి సమన్వయంతో వినాయక నిమజ్జనోత్సవం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.

# వేలం పాటలో లడ్డును దక్కించుకున్న డాక్టర్ సింధుజ శోభన్ దంపతులు



**గుండ్లపల్లి సెప్టెంబర్ 28( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ లో శ్రీరామ్ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణనాథుని నిమజ్జన కార్యక్రమం సందర్భంగా లడ్డు వేలం పాటలో భాగంగా డాక్టర్ సింధుజ శోభన్ బాబు దంపతులు 3 లక్షల 55 వేల రూపాయల వేలంపాటలో లడ్డును దక్కించుకున్నారు. ఇది మండలంలోని రికార్డు స్థాయిలో లడ్డు ధర పలికింది. ఈ సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు తిలికించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. నిమజ్జనం సందర్భంగా శ్రీరామ్ నగర్ లో పండగ వాతావరణము నెలకొంది. వేలం పాటలో పాల్గొన్న భక్తులకు, సహకరించిన శ్రీరామ్ నగర్ ప్రజలకు, ప్రత్యేకంగా పోలీస్ శాఖకు శ్రీరామ్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana

మంగళవారం, సెప్టెంబర్ 28, 2026

# రద్దు చేసిన హైదరాబాద్ బస్సు సర్వీసులు పునరుద్ధరించాలి

## బస్టాండ్ ఎదుట సీపీఎం ధర్నా.. డిపో మేనేజర్‌కు వినతిపత్రం



**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం డిపో నుంచి హైదరాబాద్‌కు రద్దు చేసిన ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. సీపీఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ 20 రోజులుగా నాలుగు సూపర్ లగ్జరీ, రెండు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు రద్దు కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కొనసాగించాలని, బస్టాండ్ అభివృద్ధికి ప్రకటించిన నిధులతో నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని డిపో మేనేజర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా రమేష్, టౌన్ కార్యదర్శివర్గ సభ్యురాలు ఎస్. లక్ష్మి, నాయకులు కాళంగి హరికృష్ణ, లింగయ్య, జలాల్, బాలకృష్ణ, రాములు, రఘు, నసూర్, శారద తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార ఆర్భాటమే తప్ప జిల్లా అభివృద్ధి ఎక్కడ?

## సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయాలి.. విద్య, వైద్య రంగాలకు నిధులు కేటాయించాలి




**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నిధుల కేటాయింపులో ప్రభుత్వం వివక్ష చూపుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించారు. మంచికంటి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు జిల్లాలో అమలులో ఉన్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల్లో ఒకటిగా అధికారికంగా నమోదై ఉంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది, మందులు, మౌలిక సదుపాయాల కొరత ఉందని, సంక్షేమ హాస్టళ్లలోనూ సమస్యలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ విద్య, వైద్య సంస్థలకు తగిన నిధులు కేటాయించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కొత్తగూడెం, పాల్వంచలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులపై సమగ్ర విచారణ జరపాలని, గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలతో పాటు పక్కా ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో దెబ్బతిన్న రహదారులను వెంటనే పునర్నిర్మించాలని కోరారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ చుంచుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు, చర్ల ప్రాంతాల్లో గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి పక్కా ఇళ్లు నిర్మించాలని కోరారు. సీతారామ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు కేటాయించి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే. బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ మహాధర్నా.. కలెక్టరేట్ ముట్టడికి యత్నం

## - సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్.. పోలీసులతో తోపులాట

**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో మహాధర్నా నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం చర్యలపై సమగ్ర వివరణ ఇవ్వాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ నిరసనలు చేపట్టిన విషయం తెలిసిందే.
ధర్నాలో డీసీసీ అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొని ప్రసంగించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకుండా పూర్తి పారదర్శకత పాటించాలని వారు డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో జరిగినట్లు చెబుతున్న తప్పిదాలు, నోటీసుల ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి వివరాలను ప్రజల ముందుంచాలని కోరారు. ఎన్నికల సంఘం అధికారిక పోర్టల్‌లో ప్రస్తుతం ఎస్ఐఆర్--2026కు సంబంధించిన ఓటరు సేవలు, ఓటర్ల జాబితా శోధన, అభ్యంతరాల ప్రక్రియ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయి. ధర్నా అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా కలెక్టరేట్ వైపు తరలివెళ్లారు. కలెక్టరేట్ ముట్టడికి



ప్రయత్నించిన సమయంలో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం నాయకులు కార్యకర్తలను శాంతింపజేసి, ప్రతినిధి బృందంగా జిల్లా కలెక్టర్ అంకిత్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై తమ అభ్యంతరాలను కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం ఆందోళనను విరమించారు.
ధర్నా ప్రాంగణంలో సాంస్కృతిక సేన అధ్యక్షుడు దప్పు రాము ఆధ్వర్యంలో దప్పు కళాకారుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.
కార్యక్రమంలో టీపీసీసీ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి లింగోజి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు, ఆళ్ల మురళి, ఊకంటి




గోపాలరావు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, తూము చౌదరి, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, జె.వి. చౌదరి, ఏనుగుల అర్జున్‌రావు, వై. శ్రీనివాస్‌రెడ్డి, ఎం. పెద్దబాబు, ఐఎన్టీయుసి రజాక్, పీతాంబరం, జానీ పాషా, మండే వీర హనుమంతరావు, పైడా రాజేంద్రప్రసాద్, లోశెట్టి నాగార్జున, నూకల రంగారావు, జలీల్, బాలు నాయక్, నాగేంద్ర త్రివేది భయ్యా, మహిపతి రామలింగం, జాలె జానకిరెడ్డి, బట్టు మురళీనాయక్, జోషి, కాంగ్రెస్ అనుబంధ విభాగాల శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

## - ఎస్ఐఆర్‌పై ఐలూ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఎదుట ఆందోళన

**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (తెలంగాణ వాణి):**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) ఆధ్వర్యంలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సంఘం చర్యలకు బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కోర్టు కమిటీ ప్రధాన కార్యదర్శి కె. పురుషోత్తంరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐఎల్‌యూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు జె. శివరాంప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పి. కిషన్‌రావు, జిల్లా కోర్టు కమిటీ గౌరవ అధ్యక్షుడు కె. పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కుల్లో కీలకమైనదని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భారీ సంఖ్యలో




ఓట్లు తొలగించారని ఆరోపిస్తూ, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడితే అందుకు కారణాలను ఎన్నికల సంఘం స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని కోరారు. ప్రస్తుతం ఎన్నికల సంఘం అధికారిక పోర్టల్‌లో ఎస్ఐఆర్--2026కు సంబంధించిన ఓటరు జాబితా, పేర్ల పరిశీలన, అభ్యంతరాలు తదితర సేవలు అందుబాటులో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో ఓటర్ల జాబితా మార్పులపై తమకు అనుమానాలు ఉన్నాయని, వీటిపై సమగ్ర విచారణ జరపాలని నాయకులు కోరారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, లేకపోతే పార్లమెంట్ ద్వారా చట్టబద్ధమైన ప్రక్రియలో ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ లీగల్ కౌన్సిల్ ఎస్. అనుదీప్ ఏఐఎల్‌యూ నిరసనకు మద్దతు తెలిపారు. ఓటు హక్కు కోసం ప్రజలు దశాబ్దాలుగా పోరాడారని, ఓటర్ల జాబితా సవరణలో ప్రజల హక్కులకు భంగం కలగకుండా పారదర్శకత అవసరమని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, కమిటీ నిర్ణయాలు, సమావేశాల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు అధ్యక్షుడు ఆర్. రామారావు, టి. రమేష్, పి. రామారావు, జి.కె. అన్నపూర్ణ, పి. రవి, ఏ. రవికుమార్, యు. అరుణ్, టి. సత్యనారాయణ, కె. అభిలాష్, ఎస్. రామారావు, మంగిలాల్, అంకుష్ పాషా, డి. రమేష్, కె. పాపారావు, ఏ. శ్రీకాంత్, కె. అరుణలత, బి. లీలావతి, కె. కుసుమ, జె. సౌజన్య, అఖిల, ప్రమీల, బి. మాధవరావు, యు. సునీల్, కాంగ్రెస్ లీగల్ సెల్ కౌన్సిల్స్ వై. యుగేందర్, డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.